### కేశవరావుకు డాక్టరేట్



గండిపేట్‌లోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.కేశవరావుకి జవహర్‌లాల్ నెహ్రు టెక్నాలాజికల్ యూనివర్సిటీ అనంతపూర్ డాక్టరేట్ ప్రదానం చేసింది. 'డెవలప్‌మెంట్ ఆఫ్ ఆప్టిమల్ ఫీచర్ సెలక్షన్ ఫర్ ఎమోషన్ రికగ్నిషన్ ప్రొం స్పీచ్ యూసింగ్ మెటా-హియరిస్టిక్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్' అనే అంశంపై ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసిన కేశవరావు డాక్టరేట్ లభించింది.

-మణికొండ, ఫిబ్రవరి 2

## సరైన మార్గదర్శనంతోనే విదేశీ విద్య



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ట్రాయ్ వనకేన్

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 2: ప్రస్తుత సమాజంలో సమాచార, సాంకేతిక నైపుణ్యాలు ఉంటే సరిపోదని, సరైన అవగాహన, మార్గదర్శనంతోనే విదేశీ విద్య సాధ్యమవుతుందని ఎల్మ్‌హర్స్ట్ యూనివర్సిటీ అధ్యక్షుడు ట్రాయ్ వనకేన్, ఇండియా మేనేజర్ మనీష్ బాలాజీ, ఓరియంట్ స్పెక్ట్రా సంస్థ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఓరియంట్ స్పెక్ట్రా సంస్థ కార్యాలయంలో యుఎస్‌ఏలోని ఎల్మ్‌హర్స్ట్ యూనివర్సిటీలో విద్యా అవకాశాలపై విద్యార్థులకు ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్య చదువాలన్నా, ఉద్యోగం కోసం వెళ్లాలనుకున్నా సరైన అవగాహన లేకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అందించే పథకాలకు అనుగుణంగా తాము యూనివర్సిటీల ఎంపిక విషయమై విద్యార్థులకు సూచనలు చేసినట్లు తెలిపారు. కోర్సుల వివరాలు, స్కాలర్‌షిప్‌లు, ఎడ్యుకేషన్ లోన్లు, మెళకువలు, నైపుణ్యత వంటి అంశాలను వివరించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ
- నెక్నాంపూర్ చెరువు వద్ద చిత్తడి నేలల దినోత్సవం





నెక్నాంపూర్ చెరువు వద్ద నిర్వహించిన చిత్తడి నేలల దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ



మొక్క నాటుతున్న మంత్రి కొండా సురేఖ

మణికొండ, ఫిబ్రవరి 2: భావితరాలకు మనం అందించే గొప్ప సంపద పర్యావరణమేనని, దానిని కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ(ఈపీటీఆర్‌ఐ), ఈఐఏసీపీ, తెలంగాణ జీవ వైవిధ్యబోర్డు(టీఎస్‌బీడీబీ), ధ్రువాన్ష్ సంస్థ సహకారంతో శుక్రవారం మణికొండ మున్సిపల్ నెక్నాంపూర్ చెరువు వద్ద చిత్తడి నేలల దినోత్సవాన్ని నిర్వహించారు. చిత్తడి నేలలు, జీవవైవిధ్యం యొక్క ప్రాముఖ్యత, మానవ శ్రేయస్సుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిత్తడి నేలల వాక్, మానవ సంక్షేమంపై పోస్టర్, ప్రాజెక్ట్ ఎగ్జిమిషన్, జీవవైవిధ్యంపై ఫోటో ఎగ్జిబిషన్, మేరీ లైఫ్(పర్యావరణానికి జీవనశైలి) థీమ్‌పై స్వాగత నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై అతిపెద్ద మావన నిర్మిత ఫ్లోటింగ్ బర్డ్ ఐలాండ్ ఆఫ్ ఇండియాను ప్రారంభించి ప్లాంటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిత్తడి నేలల అవశ్యకతను గుర్తించి కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు.

విద్యార్థులు చిత్తడి నేలల మిత్రలో చేరాలని, వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో వేయకుండా రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. చిత్తడి నేలలపై రామ్‌సార్ కన్వెన్షన్‌ను కన్ఫ్యూసియస్ సముద్రం ఒడ్డున ఎలా ఆమోదించారో వివరించారు. కార్యక్రమంలో పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రధాన ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఏ వాణిప్రసాద్, రాష్ట్ర జీవ వైవిధ్య మండలి కార్యదర్శి కాళీచరణ్ ఎస్ ఖర్తాడే, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీసీ సేవా ఇస్లావత్, ఏఎంఓహెచ్ డాక్టర్ రవి

## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

*జీహెచ్‌ఎంసీ సర్కిల్ - 19 డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్*

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 2 : రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ హెచ్చరించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో యూసీడీ, శానిటేషన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌ను ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ సేవా ఇస్లావత్ మాట్లాడుతూ యూసీడీ భాగస్వామ్యంతో నగరాన్ని స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. గార్బేజ్ వనరబుల్ పాయింట్లు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లోని పొదుపు సంఘాల మహిళలు, ఆర్‌పీలు స్వచ్ఛతపై సమాజంలో మార్పు తీసుకువస్తారని ఆకాంక్షించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛ ఆటో వెళ్లి చెత్త సేకరించాలని ఆదేశించారు. అనంతరం మహిళలు, దుకాణదారులకు రోడ్లపై చెత్త వేయవద్దని సూచించారు.

కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కేఎస్ రవి, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ స్పెషలిస్ట్ సంతోష్, ఎస్‌ఎఫ్‌ఏలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

## పంజాగుట్ట రేషన్‌షాపును సందర్శించిన కేరళ మంత్రి



రేషన్ షాపులో కేరళ మంత్రి అనిల్, కమిషనర్ సజీత్‌బాబు, తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2 : కేరళ పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ శాఖ మంత్రి జీఆర్ అనిల్, సివిల్ సప్లయ్ కమిషనర్ డాక్టర్ డి. సజీత్ బాబు శుక్రవారం పంజాగుట్టలోని షాప్ నంబర్ 750 రేషన్ షాపును సందర్శించారు. ఇక్కడి ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరు, వినియోగదారులకు అందిస్తున్న సేవలను డిప్యూటీ సివిల్ సప్లయ్ అధికారి రమేశ్, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారి సరస్వతిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సివిల్ సప్లయ్, లీగల్ మెట్రాలజీ అధికారులు, అలీ, నందరాజ్, డీలర్ పాటి దేవేందర్ ఉన్నారు.

## మహేశ్‌రెడ్డికి చాంపియన్స్ ఆఫ్ ఛేంజ్ అవార్డు



ఏఎంఆర్ సంస్థ సీఎండీ ఏ. మహేశ్‌రెడ్డికి చాంపియన్స్ ఆఫ్ ఛేంజ్-2024 అవార్డు దక్కింది. సామాజిక సేవా రంగంలో ఆయన అందించిన స్ఫూర్తిదాయకమైన సేవలకు గుర్తింపుగా విశిష్టమైన అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ముంబైలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ మాజీ చైర్మన్, మాజీ ప్రధాన న్యాయమూర్తి కేజీ బాలకృష్ణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

- జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 2

## ఫాస్ట్ డ్రైవ్.. లాస్ట్ డ్రైవ్ కావద్దు..

*అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ షాకీర్ హుస్సేన్*





పోస్టర్లను విడుదల చేస్తున్న అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ షాకీర్ హుస్సేన్, ఏసీపీ శంకర్‌రాజు, తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2 : ఫాస్ట్ డ్రైవ్... లాస్ట్ డ్రైవ్ కావద్దు.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా డ్రైవింగ్ చేయాలని సెంట్రల్ జోన్ అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ మహ్మద్ షాకీర్ హుస్సేన్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి. శంకర్‌రాజు ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా 'రోడ్డు ప్రమాదాలు, నివారణ' అనే అంశంపై అవగాహన కల్పించారు. యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని, స్టంట్లు, రేసింగ్‌లు చేస్తూ విలువైన ప్రాణాలను కోల్పోతూ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నారని పేర్కొన్నారు. ద్విచక్రవాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ.1,200 జరిమానా, మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుమలరావు, సైఫాబాద్ ట్రాఫిక్ ఏసీపీ ఎన్‌బీ రత్నం, సీఐ రాజశేఖర్, ఎస్సైలు వినయ్‌కుమార్, మహేశ్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతో క్యాన్సర్‌ను జయించవచ్చు..



బంజారాహిల్స్, ఫిబ్రవరి 2 : క్యాన్సర్‌పై పూర్తి స్థాయి అవగాహనతోనే వ్యాధిని జయించవచ్చని మెడికేర్ ఆస్పత్రి మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వెంకట్ సింహ అన్నారు. బంజారాహిల్స్‌లోని లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీ భవనంలో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డాక్టర్ వెంకట్ సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో అత్యధిక మరణాల్లో క్యాన్సర్ ఒకటన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా కోటి మంది క్యాన్సర్‌తో మరణిస్తున్నారని, మన దేశంలో ప్రతి ఏటా 11 లక్షల మందికిపైగా క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ఆధునిక చికిత్సా విధానంతో క్యాన్సర్‌ను నివారించవచ్చని, దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, వ్యాయామం చేయాలని సూచించారు.

## సుల్తాన్‌పల్లి ప్రత్యేకాధికారిగా ఎంఈవో రాంరెడ్డి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 2 : మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామ ప్రత్యేకాధికారిగా శంషాబాద్ మండల విద్యాధికారి రాంరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంఈవో రాంరెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి సన్మానించారు. అదేవిధంగా పాలమాకుల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 27 గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు.





### 23 నుంచి ఆసియా జువెల్ షో

దేశంలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ఆభరణాల ప్రదర్శన ఈనెల 23 నుంచి 25 వరకు హోటల్ తాజ్ కృష్ణలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నటీమణులు వర్షిణి సౌందర్‌రాజన్, ప్రియాంకచౌదరి, జెన్నీ, తదితరులు జువెల్ షో బ్రోచర్లను ఆవిష్కరించారు.

- బంజారాహిల్స్, ఫిబ్రవరి 2

## 4న దక్షిణ్ దిగ్విజయ్ దీక్షా వేడుకలు



ఖైరతాబాద్, ఫ్రిబవరి 2 : శివ ప్రతిష్ఠాన్ యువ హిందుస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 4న మోహిమ్ దక్షిణ్ దిగ్విజయ్ దీక్షా వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నితిన్ బాలకృష్ణ చౌగులే తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వేడుకలకు సంబంధించిన బ్రోచర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 350 ఏండ్ల క్రితం ఛత్రపతి శివాజీ 1677 ఫిబ్రవరి 4న నాటి కుతుబ్ షాహి రాజకోట గోల్కొండకు రాజకీయ సమావేశం కోసం వచ్చారని, నాటి నుంచి కోటలో నెల రోజులకుపైగా బస చేశారని, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 4న దక్షిణ దిగ్విజయ్ దీక్షా వేడుకలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు వై.కృష్ణ, సతీశ్, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

FORM No.4
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED
[SECTION 82 OF Cr.pc]
IN THE COURT OF THE HON'BLE X METROPOLITAN MAGISTRATE COURT AT MANORANJAN COMPLEX, HYDERABAD.
CC NI No. 1846 of 2022

Between:
M/s. Super Associates Rep by Mr. Rahul Kumar Jain ...Complainant
And
Mr. Chinna Balu Naik ...Accused

Whereas complaint has been made before me that **Mr. Chinna Balu Naik S/o Mr. Anjva Naik, aged about 47 years, Occ: Self Employed, R/o H No. 1-110/A/91, Plot Nos. 25, 26, 27, 28/A, 29, Raghavendra Colony, Kondapur, Hafizpet, Hyderabad-500084, T.S.,** has committed or is suspected to have committed the offence of dishonour of cheque, punishable Section 138 of Negotiable Instrument At 1881, and it has been returned to a warrant of arrest thereupon issued that the said **Mr. Chinna Balu Naik** cannot be found, and whereas it has been shown to my satisfaction that the said **Mr. Chinna Balu Naik** has absconded or is concealing himself to avoid the said warrant;
Proclamation is hereby made that the said --------- of-----------------is required to appear at Manoranjan Complex before this Hon'ble X M M Court or before me to answer the said complaint on the 5 day of 2 2024
Dated this 30 day of January 2024

(Signature)
X METROPOLITAN MAGISTRATE,
Manoranjan Complex,
Nampally, Hyderabad.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 2 : వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడు మరణించాడు. ఈ ఘటన ఎస్‌ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన వి.రాబిన్‌కుమార్(25) అమోజాన్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ.. బల్కంపేట ప్రశాంత్‌కాలనీ శ్రీ వేంకటేశ్వర బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గురువారం రాత్రి తన మిత్రుడైన ఆకారపు హరిచరణ్ తేజతో కలిసి ఫతేనగర్‌లో ఉంటున్న మిత్రుడి వద్దకు వెళ్లారు. ఇద్దరూ అర్ధరాత్రి దాటాక ఫతేనగర్ నుంచి తాముంటున్న హాస్టల్‌కు చేరుకునే క్రమంలో బల్కంపేట సాయిబాబా ఆలయం వద్ద ఓ కారు వేగంగా యూటర్న్ తీసుకుంటూ వారి బైక్‌ను ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న రాబిన్‌కుమార్ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. హరిచరణ్‌తేజకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. రాబిన్‌కుమార్ అపస్మారక స్థితిలోకి పోవడంతో 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రాబిన్‌కుమార్ తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు ఎస్‌ఆర్ నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 2: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికోట్టేందుకు ఫిబ్రవరి 16న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాటేదాన్ పారిశ్రామికవాడలోని విజయ్ ఆయిల్ మిల్ మేనేజర్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ సమ్మెలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంత కార్మికులంతా పాల్గొనాలని కోరారు. విజయ్ ఆయిల్‌మిల్ కాంట్రాక్టర్ గోపి, సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్, కార్మికులు యాదమ్మ, సువార్త, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేకుండా భవన నిర్మాణాలు చేపట్టొద్దు..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 2 : అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టవద్దని యూసుఫ్‌గూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి హెచ్చరించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్ ఎర్రగడ్డ డివిజన్ వికాస్‌పురి కాలనీలో ఓ భవనంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఐదో అంతస్తును టౌన్ ప్లానింగ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాణి మాట్లాడుతూ భవన నిర్మాణాలు చేపడుతున్న యజమానులు జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి పొందాలని.. అనధికారికంగా భవనాలను నిర్మిస్తే కూల్చివేస్తామన్నారు. శేరిలింగంపల్లి టాస్క్‌ఫోర్స్ నోడల్ ఆఫీసర్‌తో కలిసి ఆమె భవనం కూల్చివేతను పర్యవేక్షించారు.

## నేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

మైలార్‌దేవ్‌పలి, ఫిబ్రవరి 2: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీలోని వెంకన్నగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నదానం చేస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.





# బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్లు



జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కే.వెంకటేశ్వరరెడ్డి





ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ మేకల శ్రీనివాసులు



బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ కేఎం.రాఘవేంద్ర

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2: వెస్ట్‌జోన్ పరిధిలో పలు పోలీస్‌స్టేషన్లకు ఎస్‌హెచ్‌వోలుగా నియమితులైన ఇన్‌స్పెక్టర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కే.రవీంద్రప్రసాద్ బదిలీ కావడంతో పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో విధులు నిర్వహిస్తున్న 2004 బ్యాచ్ అధికారి కే. వెంకటేశ్వర్‌రెడ్డిని ఆయన స్థానంలో నియమించారు. అదేవిధంగా ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎంజీఎస్ రామకృష్ణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సీఐడీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్ అధికారి మేకల శ్రీనివాసులును నియమించారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో 2009 బ్యాచ్ అధికారి కేఎం.రాఘవేంద్ర బాధ్యతలు స్వీకరించారు.

### ఎస్‌ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సతీశ్



వెంగళరావునగర్ : ఎస్‌ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సతీశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఎస్‌ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన పీవీ రామ్‌ప్రసాదరావు సీటీసీకు బదిలీ అయ్యారు. 2002 బ్యాచ్‌కు చెందిన సతీశ్ గతంలో ఎస్‌ఆర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా..ఆ తర్వాత ఎస్‌ఆర్‌నగర్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్‌గా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సతీశ్ మాట్లాడుతూ శాంతిభద్రతలను పర్యవేక్షించడంతోపాటు.. నేరాల నిరోధానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



### మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా సైదులు

మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా షిగా సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన బీ. శ్రీనివాస్ మాదన్నపేటకు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అందించాలన్నారు.

# బండ్లగూడలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- అనుమతుల్లేకుండా రహదారిపై రెండంతస్తుల భవన నిర్మాణం
- అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



బండ్లగూడ, ఫిబ్రవరి 2 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సన్‌సిటీ ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండాఓ వాణిజ్య భవనం నిర్మాణం కొనసాగుతున్నది. అధికారులు, ప్రజాప్రతినిధుల అండతో కొందరు అక్రమంగా భవనాలు నిర్మిస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ విషయమై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే సన్‌సిటీ ప్రధాన రహదారిపై టిప్పుఖాన్ బ్రిడ్జ్ నుంచి అరెమైసమ్మ వెళ్లే దారిలో రెండస్తుల భవనాన్ని దర్జాగా నిర్మిస్తున్నారు. భవనం నిర్మాణం పూర్తి కావచ్చినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకుని భవానాన్ని సీజ్ చేయలని స్థానికులు కోరుతున్నారు.

# ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి





సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2 : ఎస్సీ ఉపకులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం ప్రభుత్వాన్ని కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 30లక్షలకు పైగా ఎస్సీ ఉపకులాల జనాభా ఉందని, వారంతా 75 ఏండ్లుగా విద్య, వైద్యం, రాజకీయ ప్రాతినిధ్యానికి నోచుకోలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంఎల్‌సీ, నామినేటెడ్ పోస్టులన్నీ మాల, మాదిగలకే ఇస్తున్నారని, అత్యంత వెనుకబడిన వర్గంగా ఉన్న తమను ఏ పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. ఎంపీ సీటుతోపాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉపకులాలకు వెయ్యి కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ అభయహస్తంలో ఆయా కుటుంబాలకు రూ. 12లక్షల ఆర్థిక సహకారం అందించాలని, ఏబీసీడీ వర్గీకరణ చేసి ఏ గ్రూపులో చేర్చి ఆరు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ చంద్రగిరి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి బానాల మంగేశ్, కార్యదర్శి పిలుట్ల పశుపతి, తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఆర్.ఆర్. జిల్లా, శంషాబాద్ గ్రామం (జి.పి.) & మండలం వద్దగల సర్వే నం. 314 & 316లోని ''శ్రీనివాస ఎన్‌క్లేవ్''లో 196 చ.గజాల విస్తీర్ణపు నం.22 గల ప్లాట్ యొక్క పశ్చిమం వైపు పోర్షన్, **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.23, **దక్షిణం:** ప్లాట్ నం.21, **తూర్పు: ప్లాట్ నం.22 యొక్క మిగతా తూర్పు వైపు పోర్షన్, పశ్చిమం:** 30 అడుగుల వెడల్పు రోడ్ గల దానిని, దాని యజమానులు మరియు స్వాధీనదారులు శ్రీ పెప్పళ్ళ సతీష్ కుమార్ తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు గారి నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు మరియు నా క్లయింట్ భూమి యజమానులకు టోకెన్ అడ్వాన్స్ చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందుటకు ఉద్దేశిస్తున్నారు. మరియు ఎవరైనా పై సదరు ప్లాట్‌పై ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్, ప్రయోజనం లేదా స్వాధీనత కలిగి ఉన్నచో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత డాక్యుమెంటరీ రుజువుతో వారి అభ్యంతరాలను దాఖలు చేయవలెను, లేనిచో అమ్మకం లావాదేవిని పూర్తి చేస్తారు మరియు ఆ తరువాత ఎలాంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

తేది: 02-02-2024

సం/- **డి. సంగప్ప, B.Sc., LL.B,** అడ్వకేట్
ఫ్లాట్ నం. 103, శ్రీ వెంకటసాయి నిలయం, ప్లాట్ నం.149, స్నేహిత హిల్స్, ఫేజ్-I, పీరంచెరు, PBEL సిటీ దగ్గర, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, ఆర్.ఆర్.జిల్లా-500086, తెలంగాణ.
ఇ-మెయిల్: **sangappa5979@gmail.com**
సెల్: **9666135775**

### PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Smt. Yerramalla Padma, has lost the original registered link Sale Deeds vide documents Nos. (1) **1618/1976** of RO Hyderabad in name of Smt. Yellamma, (2) **2343/1979** of R.O. Hyderabad in the name of Smt. Karry Laxminarsamma, (3) 740/1991 of SRO Chikkadpally in the name of Sri. Kothapalli Kistaiah, (4) **4131/1975** of R.O. Hyderabad in name of Smt. D. Sabitha, (5) **1808/1962** of **R.O** Hyderabad, (6) **4132/1975** of R.O. Hyderabad in the name of Sangu Vasantha & (7) 986/1989 of R.O, Hyderabad in the name of Smt. Karry Laxminarsamma. On 25th January 2024 at about 5:30 P.M., when she was going on two wheeler motor cycle from Vittalwadi to YMCA Narayanaguda, if any person found the said Documents may handover the same to the under signed within (7) days from this date of notice and further the General Public is hereby warned not to transact in respect of the above said documents / property without my client's knowledge. Even in spite of this notice if any person(s) transact with any third parties they are doing with their own risk. My client is not at all responsible for the said illegal transactions etc.

Place: HYDERABAD
Date: 02-02-2024

Sd/- **PENTAM SATYANARAYANA**
ADVOCATE
Off: # 304, Third Floor Sai Pragathi Plaza, Above Vijaya Diagnostic Centre Nallakunta Main Road, Hyderabad -500044.
**Cell # 9885458822**